మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 27 డిసెంబరు 2023 పేజీలు 8

# అభివృద్ధి పనులతోనే సమాధానం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- కొమ్ముల గట్టు ఆలయంలో వేయ్యొక్క టెంకాయలు కొట్టిన కాంగ్రెస్ శ్రేణులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మనం చేసే అభివృద్ధి పనులే ఇతరులు మాట్లాడే మాటలకు సమాధానం కావాలని ప్రతి ఒక్కరు సమన్వయ మానం పాటించి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పెద్దమందడి మండలం



జంగమయ్యపల్లి, బలిజపల్లి గ్రామాలకు వెళ్లిన ఆయనకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి నిర్లక్ష్యంగా మాట్లాడిన వారికి గ్రామాల్లో మనం చేపట్టే అభివృద్ధి పనులే సమాధానమిస్తాయన్నారు. బలిజపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలను తన దృష్టిలో ఉంచుకొని మొదటి ప్రాధాన్యతగా గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ

మిగతా 2లో



# ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఈనెల 28 నుండి జనవరి 6, 2024 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారులకు కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు. ప్రజా పాలన నిర్వహణపై ప్రభుత్వ సూచనలు, సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు మాట్లాడుతూ ప్రజాపాలన బృందాలు సమయ పాలన పాటించాలని, షెడ్యూల్ ప్రకారం గ్రామాలు, వార్డులకు వెళ్లాలని, ముందుగానే గ్రామాలకు వెళ్లాలని, ప్రజాపాలన నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని చెప్పారు. గ్రామసభలు నిర్వహించే గ్రామపంచాయతీలు,

మిగతా 2లో



# మీ అందరికీ అండగా ఉంటా

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్
- ముసపేటలో విజయోత్సవ సభ విజయవంతం

**మూసాపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సోమవారం ఏర్పాటుచేసిన విజయోత్సవ సభ కార్యక్రమానికి విచ్చేసిన దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తాసిల్దార్ బ్రహ్మం గౌడ్ ఎంపీడీవో స్వరూప ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి శేఖర్ ఆధ్వర్యంలో

మిగతా 2లో





# నేడు పాలమూరుకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి సి.దామోదర రాజనర్సింహ రాక

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ,సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి,మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సి. దామోదర రాజనర్సింహ బుధవారం మహబూబ్నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఒకరోజు జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి ఉదయం 10.30 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల అతిథిగృహం చేరుకుంటారు. అక్కడ అధికారులు, అనధికారులతో కలిసిన అనంతరం ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయానికి చేరుకొని జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి హాజరుకానున్నారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రి మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్ళనున్నారు.

# శ్రీశ్రీశ్రీదత్తాత్రేయ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఆచా ర్య పూర్ గ్రామ పంచాయతీలో ఉన్న దత్తాత్రేయ దేవాలయం0 అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీ నగర్ సమీపంలోవున్న ఓంకార ఆశ్రమ 42వ వార్షికోత్సవానికి, పౌర్ణమి దత్తాత్రేయ జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాణిక్ దత్తాత్రేయ స్వామివారి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆమెకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాహకులు రాములు నాయక్, వెంకట్ రాములు, గంగాధర్, దేవేందర్, సంతోష్, జైపాల్, బద్రి నాయక్, జానకమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి రవీందర్, మల్కాపూర్ మాజీ సర్పంచ్ రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాము నాయక్, వెంకటేశ్ యాదవ్ , దిలీప్ శర్మ, నాగరాజు, మంగ్యా నాయక్, విక్రమ్ తేజ్ గౌడ్, గోవింద్ యాదవ్ ,ప్రభాకర్ యాదవ్, దోని తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
27 డిసెంబరు 2023

## అభివృద్ధి పనులతోనే సమాధానం

(మొదటిపేజీ తరువాయి)

ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక స్థలాన్ని గుర్తించి, ఇండ్లు లేని నిరుపేద గ్రామస్తులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యుడు రమేష్ గౌడ్ ఎక్స్ వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గిరిజ సురేందర్ గౌడ్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్ వార్డుల వద్ద తాగునీరు, నీడ కోసం టెంటు, క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిఆర్డిఓ యాదయ్య మాట్లాడుతూ ప్రజా పాలన సందర్భంగా మండల స్థాయి బృందాల ఏర్పాటు, గ్రామ సభ నిర్వహణపై ముందుగానే గ్రామాలలో టాంటాం ద్వారా ప్రచారం చేయటం, షెడ్యూల్ తెలియజేయడం, తదితర అంశాలపై వివరించారు. ఆదనపు ఎస్పి రాములు మాట్లాడుతూ ప్రజాపాలన సందర్భంగా గ్రామాలు, వార్డులలో బృందాలకు తోడుగా సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తహసిల్దార్ ఎంపీడీవోలు స్థానిక ఎస్ఐలతో సమన్వయం చేసుకొని కార్యక్రమం విజయవంతమయ్యేలా చూడాలని కోరారు. జెడ్పిసిఈఓ జ్యోతి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు

## మీ అందరికీ అండగా ఉంటా

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటుచేసిన విజయోత్సవ సభ కార్యక్రమంలో పాల్గొని మూసాపేట మండలం అన్ని గ్రామాల కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అహర్నిశల కష్టపడి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన మీ అందరికీ నేను గుండెల్లో గుర్తుంచుకుంటానని ఎప్పుడు ఎలాంటి కష్టకాలం వచ్చిన నాకు డైరెక్ట్‌గా ఫోన్ చేయండి అన్నారు మీ ముందు నిలబడి మిమ్మల్ని ముందుకు నడిపిస్తూ మీకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రానున్న రోజుల్లో పార్టీని మరి బలోపేతం చేస్తూ మీ అందరి కోసం ప్రజా సేవకుడిగా పని చేస్తానని అన్నారు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ పెద్దలు కలిసి ఎమ్మెల్యేలు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మధ్య కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి శేఖర్, మాజీ జెడ్పీటిసిలు రామన్ గౌడ్, బాల నరసింహులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరవింద్ రెడ్డి, భూత్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,బి రాజేందర్రెడ్డి, చక్రపూర్ లక్ష్మీనారాయణ ,జానంపేట మాజీ సర్పంచ్ చెందమ్మ మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య నిజాలాపూర్ గ్రామ అధ్యక్షులు రామచందర్ వేముల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ ఎంపిటిసి ఆట సత్యనారాయణ పోల్కంపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, తిమ్మాపూర్ సర్పంచ్ సురేష్, జనంపేట మాజీ సర్పంచ్ శివరాములు కొమిరెడ్డిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, ముసపేట ఉపసర్పంచ్ తాజా దిన్, సలీం బాయ్, రాజు,సుధాకర్,ఎన్ తిరుపతయ్య గౌడ్, ఆయా గ్రామం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పొగ మంచు వలన ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### - ఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న పొగ మంచు మరో రెండు, మూడు రోజులు కురిసే అవకాశం ఉందని, పొగమంచు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ పేర్కొన్నారు. పొగ మంచుతో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తెల్లవారుజామున పోలేపల్లి కంపెనీ ఉద్యోగులు, వ్యవసాయదారులు, పొలం పనులకు వెళ్లేవారు కరెంటు పట్ల మరియు వివిధ పనులపై బయటకు వెళ్లే వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే రాష్ట్రంలో ఈ సంవత్సరం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో తొలి కరోనా కేసు మరణం నమోదైనది, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, మార్కెట్, సంతలో కరోనా పట్ల తగిన జాగ్రత్తలు మాస్క్, శనిటైజర్ లను ముందే తీసుకోవాలని బంగారు వెంకటేష్ కోరారు.

## ఉచితంగా రగ్గుల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్పర గ్రామానికి చెందిన కీర్తిశేషులు పసుల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు పసుల హనుమంత్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డిలు మంగళవారం గ్రామంలోని నిరుపేదలందరికీ చలికాలం దృష్టిలో ఉంచుకొని రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# వైభోవపేతంగా అయ్యప్పస్వామి మండల మహా పడిపూజ

### - అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించిన భక్తులు. - స్వామి వారి పల్లకి సేవలో రావుల, సింగిరేడ్డి











**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు వైభోవపేతంగా అయ్యప్ప స్వామి మహామండల పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తులు ఉదయం శోభ యాత్ర సేవ చేశారు.గోపూజ, అష్ట అభిషేకాలు, చక్రస్నానం, పల్లకి సేవా చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, బీఆర్ ఎస్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డిలు బిక్ష స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ సిద్ధాంతి, ముత్తు గురుస్వామి,నరేందర్ గురుస్వామి, గట్టు వెంకన్న గురుస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు నాగేష్ ల ఆధ్వర్యములో ఘనంగా మహా మండల పడి పూజ చేయించారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,రావుల చంద్రశేఖరరెడ్డి లు పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకొని గురుస్వాములను, నారికేళ గురుస్వామి బీచుపల్లి ని ఘనంగా సన్మానిచారు. ఈ సందర్బంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ పూజా కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. మండల పూజ నా చేతుల మీదుగా జరగడం నాపూర్వజన్మ సుకృతమని ఆయన చెప్పారు. ఈపూజ నిర్వహించడం ద్వారా ఆత్మసంతృప్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆయన అన్నారు. దేవుడు శక్తి ఇచ్చేవరకు పూజా కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. అదేవిధంగా అయ్యప్పలు సురక్షితంగా తమ యాత్ర చేయాలని కాంక్షించారు. అయ్యప్ప స్వాములతో కలసి నిరంజన్ రెడ్డి, రావుల భిక్ష స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీదర్, లక్ష్మినారాయణ, రగుమా రెడ్డి, ప్రకాష్, నందిమల్ల అశోక్, అనిల్, పుట్టపాకల మహేష్, నందిమల్ల శ్యామ్, నాయకులు పి.రమేష్ గౌడ్, తిరుమల్, ఆవుల రమేష్, జోగు శాంతన్న, రాజశేఖర్, గౌస్, రమేష్, జేమేల్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీదత్తాత్రేయా స్వామి విగ్రహ ప్రతిష్టాపన





**మక్తల్ ,రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణ సమీపంలోని కొత్త గార్లపల్లి శ్రీదత్తచిన్మయానంద ఆశ్రమం దగ్గర మంగళవారం దత్తాత్రేయ స్వామి జయంతి పురస్కరించుకొని శ్రీదత్తాత్రేయా, గణపతి విగ్రహాల ప్రతిష్టాపన మహొత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సద్గురు చిన్మయానంద గురుమహారాజ్ ఆధ్వర్యంలో పురవీధుల్ల గుండా విగ్రహాలను దేవాలయం (ఆశ్రమం) వరకు బ్యాండు మేళాలతో ఊరేగించి వేదపండితులు మంత్రోచ్చారణతో శాస్త్రోక్తంగా, ప్రత్యేక పూజలు,శాంతి పూజలు,అభిషేకాలు, హొమం, మంగళహారతులు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అఖండ భజన సంకీర్తనలు నిర్వహించారు. చిన్మయానంద గురుమహారాజ్ దత్తాత్రేయ స్వామి విశేషాలు, గురువు , శిష్యులు విద్యాబోధనబ్యాసం, గురించి భక్తులకు ప్రవచనాలు ఉపదేశించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్ని స్వామి వారి దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిష్ట రెడ్డి,నర్సిమ రెడ్డి, జ్ఞాన ప్రకాశ మంతేషా మఠం గురువు రామప్ప,సాదమాల జ్ఞాన లింగప్ప గురు మహారాజ్, గురుభక్త నంద సాబేన్న మహారాజ్, శివలింగప్పమహారాజ్, ఆశప్ప మారాజ్ ,వెంకటప్ప మహారాజ్, బుజ్జప్ప మహారాజ్, చంద్రప్ప మాహారాజ్,నర్సప్ప మహారాజ్, రాములు మహారాజ్, వెంకటప్ప,మారెప్ప, నారాయణ,రామప్ప, నర్సిములు,శిష్యులు గ్రామ పెద్దలు, యువకులు ,మహిళలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొరకు మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు





**నర్వా మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని ఉందెకోడ్ గ్రామంలో మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి వెంకటయ్య. శ్రీహరి అన్న ఎమ్మెల్యేగా గెలిస్తే 116 టెంకాయలు కొడతానని ఆంజనేయస్వామికి మొక్కుకున్నందువల్ల మంగళవారంరోజు నూటొక్కతేరు జాతరుల సందర్భంగా మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి రావాలని మంగళవారం రోజు ఉందెకోడ్ గ్రామంలో పసుల నీరజ్ అడ్వకేట్ ఆధ్వర్యంలో బజన కార్యక్రమం ఏర్పాటు చేసి శ్రీహరి అన్న పేరుపై అభిషేకం చేయించడం జరిగింది. మొక్కు తీర్చుకున్న కుమ్మరి వెంకటయ్యని షాల్వతో సన్మానించిన పసుల నీరజ్ అడ్వకేట్ ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యుజన కాంగ్రెస్ పార్టీ మిత్రులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## శ్రీగురు దత్తాత్రేయ ఆలయ నిర్మాణం కోసం విరాళం

### - ఒక లక్ష 25 వేల రూపాయల విరాళం అందజేసిన సంతోష్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కుల్కచర్ల మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ శివారులోని బండమీదిపల్లి తాండ నిర్మిస్తున్న శ్రీ గురు దత్తాత్రేయ ఆలయ నిర్మాణానికి రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామపంచాయతీలోని అంజమ్మ గడ్డ తండాకు చెందిన ప్రస్తుత రాజాపూర్ మండల జడ్పిటిసి సభ్యులు కాట్రావత్ మోహన్ నాయక్ తనయుడు సంతోష్ నాయక్ మంగళవారం ఒక లక్ష 25 వేల రూపాయల విరాళం అందజేసినట్లు తెలిపారు. తండావాసుల, ఆలయ అర్చకుల కోరిఉ మేరకు ఈ విరాళాన్ని స్వామివారి ఆలయ నిర్మాణం కోసం అందజేసినట్లు సంతోష్ నాయక్ తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం సహాయం చేసిన సంతోష్ నాయక్ ఆలయ అర్చకులు, పలువురు సన్మానించి ఆ స్వామి వారి కృప సంతోష్ నాయక్ పై ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ అర్చకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్ తో పాటు సభావట్ రఘునాయక్, జరుపుల శ్రీను నాయక్, పాత్లావత్ బాల్ కోటి, మూడవత్ వెంకట్, దేగావత్ గోపాల్, కాట్రావత్ అంబర్ సింగ్ తదితరులు ఉన్నారు.

## నేడు దామరగిద్దలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే పర్ణిక



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యల్సాన్ పల్లి గ్రామంలో బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గ్రామంలో నుతన పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ పరిపూర్ణ తెలిపారు అదే విధంగా సన్మానసభ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల పార్టీ అధ్యక్షుడు బాలరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్, శరణ్ నాయక్ తుల్సిరాం తెలిపారు

## ముఖ్యమంత్రి సోదరుడికి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**వంగూరు మేజర్ న్యూస్.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న పబ్బతి హనుమాన్ గాయత్రీ యజ్ఞ కార్యక్రమానికి మంగళవారం వెళ్తున్న సందర్భంగా శ్రీశైలం హైదరాబాద్ ఎక్స్ రోడ్ దాబా వంగూరు గేట్ దగ్గర మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాండురంగారెడ్డి పరశురాములు శంకర్ యాదవ్ హరీష్ రెడ్డి క్యామ మల్లయ్య వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి సతీష్ రెడ్డి నారాయణ రెడ్డి ముత్యాల లక్ష్మారెడ్డి జనార్ధన్ గువ్వ శివశంకర్ సైదులు గఫూర్ రఫీ ఖయ్యూం శివ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని క్యాథూర్ గ్రామంలో మంగళవారం రోజు ఎమ్మెల్యే విజయుడు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి నిధుల నుండి వాల్మీకి భావన నిర్మాణానికి మంజూరైన అంచనా నిధులనుండి ఐదు లక్షలు తో భూమి పూజ చేశారు. అలాగే మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి క్యాతూర్ గ్రామంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య గ్రామ పెద్దలు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును హైదరాబాద్ లోని తన నివాసంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు, భవిష్యత్తు ప్రణాళిక గురించి చర్చించినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, ఆయన వెంట శ్రీనివాస్ రెడ్డి, సురమల్ల సుభాష్, సతీష్, శివ తదితరులు ఉన్నారు.

## జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలి యస్.ఐ వసంత





**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** మక్తల్ పట్టణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా పోలీస్ కళాబృందం వారు జాతరలో ముందస్తు దొంగతనాలు జరుగకుండా, భక్తులు అప్రమత్తంగా ఉండాలని, తమ విలువైన వస్తువులు సెల్ ఫోన్లు, బంగారు ఆభరణాలు, పర్సులు, బ్యాగులు, మొదలైన వస్తువులు దొంగతనాలు కాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ వసంత మాట్లాడుతూ.... జాతరకొచ్చిన భక్తులు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు నేరాలు జరగకుండా జాగ్రత్త పడాలని తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే జాతరలో చిన్న పిల్లలు, పెద్దవారు తప్పిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అలాగే ఎవరైనా జాతర లో అనుమానాస్పదంగా ఉంటే దగ్గర్లోని పోలీసు వారికి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, కల్యాణి మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ఈదుగా దగ్గర ఉన్న మైదానంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక విల్లాసానికి ఎంతో దోహదపడతాయని జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదగాలని కోరారు ఈ పోటీలకు మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన ఎన్ యుగంధర్ రెడ్డి బహుమతులను అందజేస్తున్నారు మొదటి బహుమతి 30 వేల 16 రూపాయలు రెండో బహుమతి 20వేల 16 తానే స్వయంగా అందజేస్తున్నారు ఈ పోటీలో మొత్తం 20 టీములు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి మతిన్ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పేరు నాయకులు చంద్రశేఖర్ బాలయ్య ఎస్సై వెంకటేశ్వర్లు వాట్సాప్ లో వెంకటయ్య సుధాకర్ రావు మెడికల్ రాజు సుధాకర్ రెడ్డి కే కృష్ణయ్య ఉప్పర యాదగిరి మెకానిక్ శంకర్ మేస్త్రి శివ లక్ష్మణ్ రమేష్ తదితరులున్నారు.

## ఆసుపత్రిలో ఉన్న వ్యక్తిని పరామర్శించిన మంత్రి జూపల్లి



**మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన చెన్నమోని రాముడు(40) బ్రెయిన్ సంబంధిత సమస్యతో సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.మండల నాయకులు రాముడి ఆనారోగ్య పరిస్థితిని మంత్రి జూపల్లి కృష్ణారావు కు వివరించగా వెంటనే స్పందించిన మంత్రి మండల నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి రాముడిని పరామర్శించి,అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలాద్యక్షుడు చంద్ర శేఖర్ యధవ్, కొత్త కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఈరపాగ బిచ్చమ్మ వైఫ్ ఆఫ్ కర్రె కిష్టన్న నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం శ్రీ రంగాపూర్ మండల నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మెగరెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ లిమండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి మరియు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లిఈరపాగ కురుమన్న చేతుల మీదుగా 5000 వేలు ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద బిచ్చమ్మ కుమారుడు ఈ రాముడు చేతికి అందించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరఫున మరియు పార్టీ తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల ఎస్సీ సెల్ కోశాధికారి బి రంజిత్ కుమార్, మండల యువ నాయకులు పరుశురాముడు, వెంకటాపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్, లినరేష్, పెంటన్న, చాందు, లిసామేలు, తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా 1) శ్రీ మహమ్మద్ వలీ బాష తండ్రి సత్తార్ మియ్య, నివాసం తక్కశిల గ్రామం, ఉండవల్లి మండలం, జోగులాంబ గద్వాల జిల్లా, 2) శ్రీ మహమ్మద్ రఫీ తండ్రి సత్తార్ మియ్య, నివాసం ఎర్రవల్లి చౌరస్తా, ఎర్రవల్లి మండలం, జోగులాంబ గద్వాల జిల్లా, అయిన మేము జోగులాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల మండలం (ఎర్రవల్లి మండలం) తిమ్మాపుర & గ్రామ శివారులో రెండు ప్లాట్లు అనగా 1) ప్లాటు నెం.159/డి, సర్వే నెం.431, 432 పైకి మరియు 2) ప్లాటు నెం.28, సర్వే నెం.462, 462/ఎ/3, 463/బి పైకి, లను డాక్యుమెంట్ నెం.3459/2009 ద్వారా విక్రయం ద్వారా పొందియున్నారు. కాని డాక్యుమెంట్ నెం.3459/2009ను వారు ఎర్రవల్లి చౌరస్తాలో గృహమును మార్చేటప్పుడు పోగొట్టుకున్నారు, అవి ఎక్కడ ఉన్నవి కనిపించడం లేదు. ఎంత వెతికినను దొరకడం లేదు అని చెప్పినారు. ఈ డాక్యుమెంట్ అలంపూర్ సబ్-రిజిస్టరు కార్యాలయం నందు రిజిస్టరు కాబడినది. కాబట్టి ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం ఏమనగా ఈ డాక్యుమెంట్ ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది ఆఫీస్ అడ్రస్‌కు తెలియజేయగలరు.

Sd/- ABDUL MUQEED
B.Tech., LLB.,
ADVOCATE
H.No.1-4-3/J/27 & 28,
BHEEM NAGAR, GADWAL - 509125
JOGULAMBA GADWAL (DIST)
CELL NO. 9959369735,
9912693934

## రాజమూర్లో భక్తులకు అన్నదానం



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండలం చిన్న రాజమూరు శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర మండల నాయకుడు కొండ అంజన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అంజన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేయడం ఓ పుణ్య కార్యమని అన్నారు. జాతరలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేయడం రాజమూరు ఆంజనేయ స్వామి కల్పించిన కృప అని పేర్కొన్నారు. మనకున్న దాంట్లో ఏదో రకంగా పేదలకు సేవ చేయటం తన అభిమతమని తెలిపారు. దేవరకద్ర శాసనసభ్యుడుగా జి మధుసూదన్ రెడ్డి గెలుపొందడం పట్ల స్వామి వారి సమక్షంలో పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయాలనే మొక్కుకున్నట్లు అందులో భాగంగా మంగళవారం సుమారు 2500 మందికి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## సాగుచేసే మొత్తం విస్తీర్ణానికి రైతుబంధు ఇవ్వాలి

### - టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి కడారి కృష్ణయ్య



**వెల్దండ. మేజర్‌న్యూస్:** గ్రామాల్లో వ్యవసాయ అధికారులతో పంటల నమోదు చేయించి సాగు చేసే భూములకు రైతుబంధు ఇవ్వాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు. కొట్ర మాజీ ఎంపీటీసీ కడారి కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రైతుబంధుకు 5 ఎకరాలు లిమిట్ కాకుండా ఎంత విస్తీర్ణం చేస్తే అంత విస్తీర్ణ భూమికి రైతుబంధు ఇవ్వాలని ఆయన కోరారు. యాసంగిలో మాజీ సీఎం కేసీఆర్ ఇస్తానన్న రైతుబంధును వెంటనే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే 2 లక్షల రుణమాఫీ అమలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కరెంటు సరఫరా లో జాప్యం జరుగుతుందని గతంలో మాదిరిగానే విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు పెడతమన్నా నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే తీర్చాలన్నారు. ఈ సమావేశంలో మర్రిగుంత తండా సర్పంచ్ శ్రీను నాయక్, కప్పగండ్ల రైతుబంధు అధ్యక్షుడు నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి : ఎస్సై సి కురుమయ్య




**నర్వ మేజర్ న్యూస్ :** కక్షలు, తగాదాలకు కు వెళ్ళకుండా రాజీ మార్గంలో వెళ్ళి రాజ మార్గాన్ని అనుసరించాలని మండల ఎస్సై సి కురుమయ్య సూచించారు. ఈ నెల 30న జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ (తేది: 30.12.2023 ) ద్వారా రాజీ పడే కేసులను పరిష్కార నిమిత్తమై మంగళవారం మండల పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాజీ పడదగ్గ క్రిమినల్,సివిల్ కేసులతో పాటు,భూ తగాదా,చిట్ ఫండ్,రోడ్డు ప్రమాదాలు,వివాహ,కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులు,డ్రంకన్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్,లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. వివాదాలు అనేవి జీవిత కాలం కొనసాగుతాయని,జీవితంలో వివిధ కేసులతో న్యాయ స్థానాల చుట్టూ తిరుగుతూ,డబ్బు,సమయం వృద్ధా చేసుకుంటూ మనస్తాపంతో భయంభయంగా గడపడం కంటే లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడి కేసులను రాజీ మార్గాన పరిష్కరించుకోని ప్రశాంత జీవనం కొనసాగించాలని ఆయన సూచించారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

### - అధికారులు క్షేత్రస్థాయిలో సంసిద్ధంగా ఉండాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నూతన ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని, జిల్లా వ్యాప్తంగా అధికారులు గ్రామ సభల నిర్వహణకు అన్నిఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు, డిఎల్పిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, రెవిన్యూ పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, 461 గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, 4 మున్సిపాలిటీల ఉద్యోగులతో ఆయన ప్రజా పాలన నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలో ప్రత్యేకాధికారుల బృందాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రత్యేకాధికారిని ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామసభలో ఏర్పాటు చేసిన ప్రతి కౌంటర్‌కు ప్రజాపాలన బోర్డు ఉండాలన్నారు. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నూతన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామ సభలు సజావుగా జరగాలని, ఆయా అధికారులు, బృందాలు ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వీకరించాలన్నారు. సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 461 గ్రామపంచాయతీలు, నాగర్ కర్నూల్ కల్వకుర్తి కొల్లాపూర్ అచ్చంపేట మున్సిపాలిటీలోని 86 వార్డుల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 6 వరకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. జిల్లాలో అర్హులైన దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వారికి కావాల్సిన కుర్చీలు, టెంట్లు, తాగునీరు, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు గ్రామాలు, వార్డుల్లో దండోరా వేయించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు, సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో ఎలాంటి సమస్య లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డిఆర్డిఓ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు మండలాల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా దత్తాత్రేయహోమం : సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం నాడు దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి వారికి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, దత్తాత్రేయహోమాన్ని,మార్గశిర పౌర్ణమి సందర్భంగా సామూహిక వీరవెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలను ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందదై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. దత్తాత్రేయహోమాన్ని వేద పండితులు కొరవి శ్రీనివాసచార్యులు అర్చకత్వంతో ప్రత్యేకంగా నిర్వహించారు. భక్తులకు జన్మరిత్యా గురుదోష పరిహారం చెందివిశేషంగా గురుబలం పొందుటకు ప్రత్యేకంగా హోమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతిపౌర్ణమికి నిర్వహించే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను మార్గశిర పౌర్ణమి మంగళవారం కావడంతో హోదేకర్ ఉమాశంకర్ భవానిభాయి, మాకం రామాంజనేయులు,పద్మ దంపతులతో పాటు మహిళలు నిర్వహించారు. ఈరోజు వ్రతాలలో పాల్గొన్న భక్తుల అందరి పేరిటగోత్రనామాలతో సామూహికంగా సంకల్పంతో శాస్త్రోక్తంగా వేదమూర్తులైన అర్చకులు కే.శ్రీనివాసచార్యులు నిర్వహించారు.సామూహికంగా భక్తులు పూజలో పాల్గొనడంతో గ్రహదోష పరిహారం చెందివారికి విశేష బలము, ఐశ్వర్యము, ఆత్మస్థైర్యం, మనోభలము, పుణ్యఫలితం చేకూరుతుందన్నారు.నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ,భజన మండలి సభ్యులతో ప్రత్యేకంగా భజనలు నిర్వహించారు.రామాలయ అన్నప్రసాద కమిటీవారిచే నిర్వహించబడిన సామూహిక అన్న ప్రసాదాన్నిఎనిమిది వందల మంది పైగాభక్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కందదై శ్రీనివాసచార్యులు,అర్థం రవీందర్,టి.మల్లేష్,శివ, నందకిషోర్, మన్నెపు రెడ్డి,గిరి,రమాదేవి,శారద, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బాక్సింగ్ డే సంబరాలు - ఆటపాటలలో పాల్గొన్న యం.బిచర్చ్ సభ్యులు






**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని యం.బి చర్చ్ ఆవరణలో మంగళవారం క్రైస్తవులు బాక్సింగ్ దేను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యువకులు క్రికెట్ పోటీలు, చిన్నారులకు, మహిళలకు ఆటపాటల పోటీలు నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా నుండి వచ్చిన సనీత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన క్రైస్తవులందరికీ బాక్సింగ్ డే సందర్భంగా ప్రేమ విందును ఏర్పాటు చేశారు. సాయంకాలము ఆట పాటల పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యం.బి ఫీల్డ్ చైర్మన్ డాక్టర్ రెవరెండ్ కె.వి. పురుషోత్తం,యం.బి చర్చ్ చైర్మన్ కె.ఎస్. జోసఫ్, వైస్ చైర్మన్ బి.ఎన్. సంపత్ కుమార్, సెక్రటరీ పి. సంపత్ కుమార్,బీఎన్ ఏలియా, బెంజమిన్ ,దయానంద్, బి. విజయ్ కుమార్, వి.ఎస్. భాస్కర్, హనీ, శ్రీకర్ బాబు, ప్రదీప్ కుమార్,. కరుణాకర్ బాబు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సోదరుడికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి బయలుదేరుతున్న సందర్భంగా మంగళవారం కొట్ర గేట్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు రాపోతూ అనిల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరుశ పాకుల శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షులు సైదులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రఫీ, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# దీవించయ్య.. శ్రీ ఆంజనేయ..

## - జనసంద్రంతో రాజమురాయ జతర
## - నేడు రథోత్సవం





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దీవించయ్య దీవించగరావయ్య శ్రీఆంజనేయ అంటూ భక్తులు చిన్న రాజమూరు ఆంజనేయ స్వామివారిని దర్శించు కొనెందుకు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దేవరకద్ర నియోకవర్గ0 దేవరకద్ర మండల పరిధిలోని చిన్నరాజామూర్ గ్రామంలో వెలిసినటువంటి ప్రజల ఇలవేల్పు ఆరాధ్య దైవంగా కొలిచేటువంటి. రాజము రయ్య శ్రీ ఆంజనేయ స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుక ునేందుకు. జిల్లా నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకుంటునారు. మొదటగా భక్తులు జాతర కోనేరలో పుష్కర స్నానాని ఆచరించి స్వామివారికి తీపి నైవేద్యంగా మట్టి కుండలు తీసుకుని ఒక్క పొద్దుతో దాసంగాలను ఏర్పాటు చేసుకుంటున్నరు. దీవించయ్యా దీవించగా రావయ్య పిల్లాపాపలను సల్లంగా చూడు తండ్రి శ్రీ ఆంజనేయ అంటూ స్వామివారిని కొలుచుకుంటున్నారు. రాజమురయ్య జాతరలో భక్త జనసంద్రంతో భక్తులు పోటెత్తారు. జాతర మైదానంలో వ్యాపారస్తులు తినుబండారాలు. రంగుల రత్నాలు చిన్నారులు పెద్దవాళ్లు ఆనందంగా ఆహ్లాదకరంగా ఉండడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. జాతర మైదానంలో పర్యటకుల భక్తులతో కిటికీలాడుతూ కనిపిస్తున్నది..జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం. ఈవో కే ప్రసాద్. అలయ చైర్మన్ సునీల్ కుమార్ చారి.తెలిపారు. జాతరకు స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చి పోయే భక్తులకు తాగునీటి సౌకర్యం స్నానపు గదులు ఎవరికీ ఏలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా చూసుకుంటున్నాం. అని వారు తెలిపారు అదేవిధంగా జాతర మైదానంలో వైద్యఆరోగ్య శిబిరం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక మండల ఎస్సై వెంకటేష్.. జాతరలో వచ్చి పోయే భక్తులకు ట్రాఫిక్ ఏలాంటి ఇబ్బందులు లేకుండా జాతరలో గొడవలు జరగకుండా అన్ని రకాలుగా చూసుకునేందుకు బందోబస్తుగా మా రక్షక భటుల బృందాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఎవరికి ఎలాంటి చిన్నహాని జరిగినా తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు. యొక్క రాజమురయ శ్రీ ఆంజనేయ జాతర బ్రహ్మోత్సవాల్లో స్వామివారి ప్రత్యేక విశిష్టత ఈ యొక్క ఆలయానికి 400 ఏళ్ల చరిత్ర గలదని ప్రజలు భక్తులు తమ కొల్చిన వారికి కొంగు బంగారం కాను అంటూ తమ ఇలవేల్పుగా. కొలుచుకున్నటువంటి నమ్మకమైన దేవుడు రాజమురయ్య అంజన్న నేడు స్వామి వారి రథోత్సవం.. ఈరోజు మంగళవారం స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకం మహా అలంకరణ కొనసాగుతూ రాత్రికి గజవాహన సేవ. భజనలు సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.





# ప్రజాసేవే నా ధ్యేయం

## - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజాసేవే నా ధ్యేయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో నడవడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకు మానవతా హృదయంతో చేతి స్టాండ్లను అందజేశారు, కొంతమంది వృద్ధులు ఆనందంతో భాగోద్వేగానికి గురియ్యారు, చేతి స్టాండ్లను కూడా కొనలేని స్థితిలో ఉన్న వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశాదీప్ రెడ్డిని దీవించారు, ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉండి తన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, తాండ్ర గ్రామమే కాకుండా నియోజవర్గ స్థాయిలో తన సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు, తన లక్ష్యం ప్రజా సేవే నని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆశాదిత్ రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అశోక్, హరీష్, సందీప్, నందు యాదవ్, మహేష్, అరుణ్, పరుశరామ్, శివ, వంశీ, ఆంజనేయులు, చంద్రయ్య, తాండ్ర గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# కల్తీ ఆహారం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం..

## - చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బిర్యాని హోటల్లు, రెస్టారెంట్లు, బిర్యాని సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, కల్తీ వ్యాపార ఆహార సముదాయాలు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కల్తి వ్యాపార ఆహార సముదాయాలు రోజురోజుకు విస్తరిస్తున్నప్పటికీ చర్యలకు ఉపక్రమించని అధికారులు, అక్రమ ధనార్జనే ధ్యేయంగా కుళ్ళిన మాంసంతో బిర్యానీ విక్రయాలు, కల్తీ మయమైన నూనెలు, అపరిశుభ్రమైన వాతావరణంలో తయారైన ఆహార పదార్థాలను తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నప్పటికీ అధికారులు కుర్చీలకే పరిమితమయ్యారు, పట్టణంలోని బస్టాండ్, పాలమూరు చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా రోడ్డు ఇరువైపులా ఉన్న టిఫిన్ సెంటర్లు, బిర్యానీ హోటల్ లు, రెస్టారెంట్లు, బిర్యాని సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లతో జనం కిక్కిరిసిపోతారు, పార్కింగ్ స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నుంచి వచ్చే ఘాటైన మసాలా వాసనకు ప్రజలు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఒక్కసారిగా వాహన చోదకుల కంట్లో కారం పొడి పడి వాహనాలు కంట్రోల్ తప్పి కింద పడినట్లు కూడా తెలుస్తుంది, ఈ కల్తికి అడ్డు అదుపు వేయాల్సిన అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదు, దీంతో వివిధ రకాల కల్తీ ఆహార పదార్థాలతో ప్రాణాలకు ముప్పు ఉందని, ఈ ప్రాంతాల్లో భుజించిన వారు డాక్టర్ల వద్దకు వెళ్తున్నారని ఆరోపణలు ఉన్నాయి, ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్ర మబ్బులోంచి బయటికి వచ్చి కల్తీ ఆహారం పై ఉక్కు పాదం మోపాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.



కల్వకుర్తిలో రోజురోజుకు పెరుగుతున్న కల్తీ ఆహారం పై తీసుకోవాల్సిన చర్యల గురించి ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్‌ను చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించలేదు.

**– మనోజ్ కుమార్, ఫుడ్ ఇన్స్పెక్టర్**